## సంగం టిడిపి మండలాధ్యక్షులుగా బాణా శ్రీనివాసులురెడ్డి



**సంగం మే 23 ప్రభాతవార్త :** సంగం మండలం టిడిపి మండలాధ్యక్షులుగా బాణా శ్రీనివాసులురెడ్డిని నియమిస్తు అధిష్టానం ప్రకటించింది. శ్రీనివాసులురెడ్డి మొదటి నుండి తెలుగుదేశం పార్టీకోసం ఎంతో కృషి చేశారు. ఆయన సేవలు గుర్తించి అధిష్టానం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా బాణా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అడుగు జాడలలో నడుస్తు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సహకారంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. మండలంలోని నాయకులకు,కార్యకర్తకలు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఎల్ల వేళలా అందరికి అందుబాటలో ఉంటానని ప్రజల సమస్యల పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు రెడ్‌క్రాస్ సహాయం



**కావలి, మే23 ప్రభాతవార్త :** కొండాపురం మండలం రామానుజపురం గ్రామానికి చెందిన బండ్లమూడి మధుబాబు ఇల్లు అగ్నిప్రమాదానికి గురై సర్వం కోల్పోవడంతో బాధితులకు కావలి రెడ్‌క్రాస్ శుక్రవారం తక్షణ సహాయం అంద చేసింది.వంటపాత్రల కిట్,దుస్తుల కిట్‌ను అంద చేశారు. రెడ్‌క్రాస్ ఛైర్మన్ డాకారపు రవిప్రకాష్, వైస్ ఛైర్మన్ కె.హరినారపరెడ్డి, పాలకమండలి సభ్యులు నల్లిపోగు ప్రణీత్, కార్యదర్శి బియస్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందేల స్థావరంపై రూరల్ పోలీసుల దాడులు
## ఒక పుంజు, 1580 నగదు స్వాధీనం

**కావలి, మే23 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం మోర్లవారిపాలెం గ్రామ సమీపంలోని పొలాల్లో కోడిపందేల స్థావరంపై కావలి రూరల్ ఎస్ఐ బాలకృష్ణ, సిబ్బంది శుక్రవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజేశ్వరరావు ఆదేశాలమేరకు ఈ దాడులు చేశారు. ఈ దాడుల్లో ముగ్గురు వ్యక్తులను పట్టుకున్నారు. వారివద్ద ఉన్న ఒక కోడిపుంజు, 1580 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడారు. ఎక్కడైనా గ్రామాలలో పేకాట, కోడిపందేలు ఆడుతున్నట్లు, గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం ఉన్నచో వెంటనే పోలీసులకు తెలియచేయాలని కోరారు.

## విశ్రాంత డియం అండ్ హెచ్ఓ డాక్టర్ లక్ష్మినరసారెడ్డి సతీమణి అస్తమయం



**కావలి, మే23 ప్రభాతవార్త :** విశ్రాంత డియం అండ్ హెచ్ఓ, కావలి రెడ్‌క్రాస్, రోటరీక్లబ్ ఫౌండర్ డాక్టర్ లక్ష్మినరసారెడ్డి సతీమణి సృజనమ్మ చెన్నైలో శుక్రవారం అస్తమించారు. ఆమె అంత్యక్రియలు చెన్నైలో జరిగాయి. డాక్టర్ లక్ష్మినరసారెడ్డి సతీమణి సృజనమ్మ మరణవార్త విన్న పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

## అన్యక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములు



**నెల్లూరు రూరల్, మే 23, ప్రభాతవార్త :** వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మల్లి నిర్మల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం ఘడుస్తున్నా కూడా హామీల అమలుకు మనసు రావటం లేదు సంపద సృష్టించి హామీలు అమలు చేస్తామన్న కూటమి ప్రభుత్వం సంపద ఎలా సృష్టించాలో మీరే చెప్పండి అంటున్నారు. అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను, దేవస్థాన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని లేనిపక్షంలో ప్రతిపక్ష వైఎస్ఆర్‌సిపి పార్టీ తరపున మేమే చొరవ తీసుకుని ప్రభుత్వ భూములు ఎక్కడెక్కడ ఆక్రమించబడ్డాయో, ఆ సర్వే నెంబర్‌తో సహా చూపిస్తామని చెప్పడం జరిగింది. అదే రోజు నారాయణ అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంటామని చెప్పడం సంతోషం. నారాయణ ఆ భూములను ఎన్ని రోజులలో స్వాధీనం చేసుకుంటారు. వాటిని ప్రజాప్రయోజనాల కోసం ఏ విధంగా ఉపయోగిస్తారు. అనే విషయాన్ని మీడియా ముఖంగా నెల్లూరు నగర ప్రజలకు తెలియజేయవలసిందిగా కోరుతున్నాము. అయితే నారాయణ మాట మీద మాకు నమ్మకం లేదు ఎందుకంటే బర్మాషియల్ గుంటలో పేదవారి ఇళ్లను ఉన్నఫలంగా ఖాళీ చేయమని చెప్పినప్పుడు నారాయణ స్పందించలేదు. ఉన్నఫలంగా పేదవారి ఇంటిని కాళీ చేయమంటే వారి ఎక్కడికి పోతారని ఆలోచన నారాయణ చేయలేదు. ప్రతిపక్ష పార్టీ నెల్లూరు నగర ఇన్చార్జిగా మా నాయకుడు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలెక్టర్‌ని కలిసి ఉన్నపలంగా ఖాళీ చేయమంటే పేదవారు ఎక్కడికి వెళ్ళలేరని కొంత సమయం ఇప్పించిన ఘనత మా నాయకుడికే దక్కుతుంది. మా నాయకుడిని చూసైనా స్పందించాల్సిన మీరు ఏమాత్రం స్పందించలేదు. పేదవారి ఇళ్లను ఖాళీ చేయించడంలో మీరు చూపిన శ్రద్ధ పెద్దలు ఆక్రమించిన భూములు స్వాధీనం చేసుకోవడంలో చూపలేదు. ఇటీవల కాలంలో మీరు ఇసుకను అక్రమంగా దోచుకుంటుంటే మీ పార్టీ నాయకులు అడ్డుపడితే ఎవరైనా అక్రమ ఇసుకను పట్టిస్తే ప్రైజ్ మనీ ఇస్తానని బహిరంగ మీరు ప్రకటించారు. దానికి స్పందించి అక్రమ ఇసుక రవాణా అని పట్టించిన మీ నాయకుడికి ఇంతవరకు మీరు ప్రైజ్ మనీ ఇవ్వలేదు. అందువల్లనే మీరు మాటమీద నిలబడరేమో అని అనుకుంటున్నాను. తల్లికి వందనం ఎప్పుడు ఇస్తారో తెలియడం లేదు, గ్యాస్ సబ్సిడీ అమోంటు ఎవరికి పడుతుందో కూడా తెలియడం లేదు. మోసపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటిని నెరవేర్చే విషయంలో ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదు. జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను ఎక్కువ మొత్తంలో ఇస్తామని చెప్పి ప్రభుత్వంలోకి వచ్చారు తప్ప మీకంటూ సొంత ఎజెండా లేదు. గత ప్రభుత్వంలో కొత్త మద్యం బ్రాండ్లు పెట్టారని గగ్గోలు పెట్టిన తెలుగుదేశం నాయకులు ఇప్పటి కూటమి ప్రభుత్వంలో ఎటువంటి మధ్యమమ్ముతున్నారో అది తాగిన తర్వాత జిల్లాలో క్రైమ్ రేటు ఎంత పెరిగిందో ఎన్ని హత్యలు జరిగాయో చూసుకోవాల్సిన అవసరం ఉంది.

## జూన్ 11,12,13,14తేదీల్లో శ్రీచాముండేశ్వరి
## అమ్మవారి కళ్యాణం రధోత్సవం తెప్పోత్సవం




**ఇందుకూరుపేట, మే23, ప్రభాతవార్త :** ఇందు కూరుపేట మండలం గంగపట్నం గ్రామంలో వెలసి ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీచాముండేశ్వరి అమ్మ వారి 2025 బ్రహ్మోత్సవాలకు సమన్వయ సమా వేశం తహశీల్దార్ కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వ హణాధికారి తాతా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ జూన్ నెల 11,12,13,14వ తేదీలలో శ్రీచాముండేశ్వరి అమ్మవారి కళ్యాణం రథోత్సవం తెప్పోత్సవం ఉంటాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృప కటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు. అలాగే వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి బ్రహ్మోత్సవాలకు కావాల్సిన ఏర్పాట్ల గురించి చర్చించారు. అనంతరం తహశీల్దార్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగుబట్టం గ్రామ అధ్యక్షులు గుండాల కృష్ణారెడ్డి, సర్పంచ్ సాయి నిరంజన్, వైస్ సర్పంచ్ కొండూరు వెంకట రమణారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు బొద్దుకూరు సుధీర్, మారుబోయిన జనార్ధన్ గౌడ్, కర్పూరపు భాస్కర్, షేక్ జప్తుల బుజ్జి, వెంకటేశ్వర్లు, నారాయణ, కృష్ణ ప్రసాద్, బీజేపీ మండల ఉపాధ్యక్షులు కేతిరెడ్డి అవినాష్‌రెడ్డి, అమ్మ హేచరీస్ అధినేత దుగ్గా శంకర్‌రెడ్డి, సిబ్బంది శరత్‌నాయుడు, లలిత, భక్తులు పాల్గొన్నారు.

## కరోన వ్యాప్తి దృష్టా ముందస్తు చర్యలు తీసుకోండి

**బిట్రగుంట,మే23,ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైజాక్,నంద్యాల పట్టనాల్లో ఒక్కొక్కటి కోవిడ్ కేసులు అదికారికంగ నమోదైన నేపద్యంలో రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకొని ప్రజల్ని అప్రమత్తం చేయాలని ప్రజా ఆరోగ్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ యంవి రమణయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశాడు.గత కోవిడ్ అనుభవాలదృష్టా ప్రాణ నష్టం జరుగకుండ ప్రజల్లో అవగాహన పెంచేలవిస్తృత ప్రచారం కల్పించాలని,ప్రభుత్వ వైద్య శాలల్లో కోరాన నివారణ మందులను,కిట్లను సిద్దంచేయాలని కోరారు.జన సంవృద్ధి ప్రాంతాలతోపాటు కోవిడ్ ఎక్కడైతే విజ్బంబిస్తుందో అటువంటి చోట్లప్రజలను అప్రమత్తం చేసేల అన్ని శాఖలతో వైద్య ఆరోగ్యశాఖ కోఆర్డినేషన్ సమావేశాలు నిర్వహించాలని సూసించారు.విదిగ అవసరమైనచోట బయటకువెళ్ళే వ్యక్తులు మస్క్ ధరించడంతోపాటుసామాజిక దూరం పాటించేల చేస్తే దీని వ్యాప్తిని అరికట్టవచ్చున్నారు.ఆదిశగ చర్యలు తీసుకోవాలని ప్రజా ఆరోగ్యవేదిక డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు.

## అక్రమమైనింగ్ పై ఢిల్లీలోని కేంద్ర మైనింగ్ సెక్రటరీకి ఫిర్యాదు చేసిన నేదురుమల్లి



**నెల్లూరు, మే 23, ప్రభాతవార్త :** ఢిల్లీలోని కేంద్ర మైనింగ్ సెక్రటరీ శ్రీ కాంతారావు గారిని తిరుపతి ఎంపీ గురుమూర్తితో కలిసి వెంకటగిరి నియోజకవర్గంలోని సైదాపురం మండలంలో జరుగుతున్న అక్రమ మైనింగ్ పై ఫిర్యాదు చేసిన వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఈ ఫిర్యాదు పై స్పందించిన మైనింగ్ సెక్రటరీ శ్రీ కాంతారావు తక్షణమే వివరాలు తెప్పించుకొని తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ ఫిర్యాదును మైనింగ్ మంత్రి శ్రీ కిషన్ రెడ్డి కి, సహాయ మంత్రి శ్రీ సతీష్ చంద్ర దుబే గారికి ఈమెయిల్ ద్వారా ఫిర్యాదు చేయడం జరిగిందని, అక్రమ మైనింగ్ పై తుది వరకు అంచలవారీగా పోరాటం చేస్తామని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలియజేశారు

## అమరా నూతన గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కావలి, మే23 ప్రభాతవార్త :** కావలి బిజెపినేత, జియస్‌టి సభ్యుడు అమరా వెంకటసుబ్బారావు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో శుక్రవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికి దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే అమరా దంపతులను ఆశీర్వదించారు. వారికి బొకే అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు చవల రామకృష్ణ, బొట్టగుంట శ్రీహరినాయుడు, తిరివీధి ప్రసాద్, ద్రోణాదుల వెంకటరావు, సన్నిబోయిన నారాయణ, మోడరన్‌స్టోర్స్ నరసింహారావు, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుండ్లపల్లి భరత్‌కుమార్‌యాదవ్, టెలికాం సభ్యుడు కుట్టుబోయిన బ్రహ్మనందం, జెట్టి శేషారెడ్డి, వస్త్రవ్యాపారులు, పట్టణ ప్రముఖులు, వైశ్యనేతలు పాల్గొన్నారు.

## విద్య యొక్క ప్రాముఖ్యతపై అవగాహన




**విడవలూరు, మే 23, ప్రభాతవార్త :** మండలం బసవాయపాలెంలో ఉన్న అంగన్వాడి ఒకటో నెంబర్ కేంద్రంలో కిషోరి వికాస కార్యక్రమాన్ని కొడవలూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్.నిర్మల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థినిలకు చదువు మంచి భవిష్యత్తుకు మంచి లక్ష్యం తద్వారా కుటుంబంతో పాటు విద్యాబోధన నేర్పించిన ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ సంరక్షరాలు ప్రసన్న, అంగన్వాడి కార్యకర్త రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ విద్యపై అవగాహన అవసరం




**ఆత్మకూరు,మే23,ప్రభాతవార్త:** ఆత్మకూరు మండలంలోని నబ్బీనగరం అంగన్‌వాడీ కేంద్రంలో వాసిలి సెక్టార్ సూర్‌వైజర్ ఎం.కె.నారాయణమ్మ పర్యవేక్షణలో అంగన్‌వాడీ కార్యకర్త రత్నమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం కిశోర వికాసం - వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా ఓపెన్‌విద్యపై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి పి.సునీలత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా గ్రామంలో కిశోర బాలికలతో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా సిడిపిఒ పి.సునీలత మాట్లాడుతూ మే 10వ తేదీ నుండి నిర్వహిస్తున్న కిశోరవికాసం వేసవి శిక్షణా తరగతుల్లో కిశోర బాలికలకు అనేక విషయాలపై అవగాహన కల్పిస్తున్నా మన్నారు. అదే విధంగా డ్రాపవుట్స్ గా ఉన్న బాలికలు అనేక కారణాలతో తాము విద్యను మధ్యలో ఆపివేసి ఉండవచ్చని అలాంటి వారు ప్రస్తుతం ప్రభుత్వం నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్, ఓపెన్ డిగ్రీ కోర్సుల గురించి తెలుసుకొని తాము చదువును కొనసాగించాలన్నారు. తమకు దగ్గరలో ఉన్న హైస్కూల్స్ ఉన్న హెచ్‌ఎంలతో మాట్లాడి దరఖాస్తు చేసుకునే సమయాలను తెలుసుకొని మళ్ళీ విద్యను కొనసాగించాలన్నారు. విద్యవలన తమకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. కావున కిశోరబాలికలకు తమకు తెలిసిన మిత్రులు ఎవరైనా విద్యను మధ్యలో ఆపి ఉంటే అలాంటి వారికి తమతోపాటు విద్యను కొనసాగించేలా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు శ్రీదేవి,ఎఎన్ఎం లీలావతి, విఒ, కిశోరబాలికలు, మహిళలు పాల్గొన్నారు.

## అలరించిన హనుమాన్ చాలీసా తన్నమత్నంలో భక్తులు



**జలదంకి,మే23,ప్రభాతవార్త:**జయహనుమాన జ్ఞానగుణ సాగర,జయకపీశ తిహులోక పూజగర,రామదూత అతులిత బలదాను అంటు ఆలపించిన హనుమాన్ చాలీసా ఎంతగానో ఆకట్టుకొంది. పవిత్ర చాలీసాను విన్న భక్తులు తన్మయత్నంలో మునిగిపోయారు.హనుమాన్ జయంతి ఉత్స వాలల్లో భాగంగ రెండవరోజు జలదంకి ఆంజనేయస్వామి ఆలయంలో వేడుకలు ఘనంగా జరిగాయిఈసందర్బంగ ప్రత్యేక పూజలు సహస్రనామాలతో ఆకుపూజ చేసి తీర్దప్రసాదాలు అందజేశారు.జైశ్రీరామ్, అంజనిపుత్ర ఆంజనేయ అంటు నినాదాలతో ఆలయ ప్రాంగణాన్ని హోరెత్తించారు భక్తులు .ప్రకాశంజిల్లా గురవారెడ్డిపాళెంకు చెందిన పున్నారెడ్డి భక్తబృ ందం,కావలికి చెందిన సుబ్బయ్య భక్తబృందం తమదైన శైలిలో చాలీసాను రక్తికట్టించారు. మద్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహి ంచారు.రాత్రివేళ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి.ముఖ్యంగ జలదంకి వీరాంజ నేయస్వామి భక్తబృందంచే చెపట్టిన కోలాట నృత్యం అబ్బురప రచింది .ఈసందర్బంగ నిర్వాహకులు రామాల చెంచురెడ్డి,దండా అనిల్‌కుమార్‌రెడ్డి,ఇస్కా కృష్ణారెడ్డి, కోర్సిపాటి లక్ష్మీనరసారెడ్డి తదితరు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండ పకడ్బంది చర్యలు చేపట్టారు.

## పేద ప్రజల కోసం న్యాయ సేవాధికారి సంస్ద పనిచేస్తుంది




**బుచ్చి మే 23 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పంచేడు గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సుని నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిదులుగా జిల్లా న్యాయ సేవాధికారి సంస్ద కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వాణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జడ్జి కె.వాణి మాట్లాడుతు న్యాయ సేవాధికారి సంస్ద ద్వారా న్యాయ విజ్ఞాన సదస్సులను గ్రామాలలో ఏర్పాటుచేసి పేద ప్రజలకు చట్టాలపైన అవగాహన కల్పించడమే కాకుండా ప్రభుత్వం ద్వారా సహాయం చేయడం కూడా జరుగుతుందని ఆమె తెలియజేశారు. పేద ప్రజలకు అన్యాయం జరిగితే డిఎల్ఎస్ఎ దృష్టికి తీసుకొచ్చి సహాయం పొంద వచ్చునని ఆమె తెలియజేశారు. న్యాయ సమస్యలు పరిష్కారం కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్‌కి కాల్ చేస్తే వెంటనే సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. మహిళల యొక్క హక్కులు, బాల్య వివాహాలు,బాలకార్మికుల గురించి అవగాహన కల్పించారు. అనంతరం ప్రజలవద్ద నుండి పలు సమస్యలపై అర్జీలు స్వీకరించి వెంటనే సంబందిత అధికారులకు అందజేసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటి సభ్యులు మూరంరెడ్డి సుబ్బారెడ్డి, తహసిల్దారు వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ శ్రీహరి,ఎస్ సంతోష్‌రెడ్డి, ఏపిఎం శ్రీదర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉప్పలపాడులో కిశోరవికాసం అవగాహనాసదస్సు



**అనంతసాగరం,మే23,ప్రభాతవార్త:** అనంతసాగరం మండలంలోని అనంతసాగరం,ఉప్పలపాడు అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో శుక్రవారం ఓపెన్‌విద్యపై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈకార్యక్రమానికి సెక్టార్ సూపర్‌వైజర్ శారదమ్మ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల కిశోరబాలికలు ఓపెన్‌విద్య గురించి తెలుసుకోవాలన్నారు. ఎవరైనా తమ మిత్రులు మధ్యలో చదువును ఆపివేసి ఉంటే వారికి ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్, ఓపెన్ డిగ్రీ చదువుల గురించి తెలుసుకొని వారికి తెలియజేయాలన్నారు. వారు తిరిగి విద్యను ప్రారంభించి మంచి భవిష్యత్తును పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. కావున కిశోరబాలికలు ఓపెన్ విద్యపట్ల అవగాహన పెంచుకొని విద్య పెంపుకు సహకరించాలని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కె.భాగ్యమ్మ, గులాబ్‌జాన్, హెల్పర్లు, కిశోరబాలికలు, మహిళలు పాల్గొన్నారు.

## అంకమ్మ తల్లి గుడి వద్ద షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం ఆపాలి



**కందుకూరు, మే23, ప్రభాతవార్త :** పట్టణంలోని అంకమ్మ తల్లి దేవాలయానికి ఆమ్ ఆద్మీ పార్టీ కందుకూరు అసెంబ్లీ కన్వీనర్ నేతి మహేశ్వ రరావు అఖిలపక్ష నాయకులతో కలిసి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ గ్రామ దేవతల సంస్కృతి సాంప్రదాయాలు ఆచారాలు తరతరాల నుంచి ఆ గ్రామ పూర్వీకులు భవిష్యత్ తరాలకు ఉన్న ఆస్తిపాస్తులు అని అన్నారు. గ్రామ దేవతల నిర్వహణ మిరాశిదారులకు అలాగే చాకలి మంగలి బైండ్ల యాదవ హరిజనులు పూజారులు చేయడం ఆనవాయితీగా వస్తున్న పరిస్థితి ఉందని అన్నారు. కందుకూరు అంకమ్మ దేవాలయం 29 దేవరలతో చుట్టు పక్కల గ్రామాలు అన్ని వర్గాలు కలిపి 45 రోజులు జరుపుకునే పెద్ద తిరునాళ్ల అలాంటి తిరునాళ్ల సంప్రదాయం ఉన్న అంకమ్మ గుడిని దేవాలయ శాఖ పరిధికి తీసుకువచ్చినప్పటి నుంచి అంకమ్మకి చేయాల్సిన సాంప్రదాయాలు అన్ని మరుగునబడిన పరిస్థితులతో పాటు తిరునాళ్లను కూడా ఆపేసిన పరిస్థితి అని అన్నారు. ఇప్పుడు కొత్తగా అంకమ్మ గుడి నిర్వహణకు నిధులు కావాలని కొత్తగా కందుకూరు మున్సిపాలిటీ అమ్మవారికిచ్చిన స్థలంలో శాశ్వత కాంప్లెక్స్ పడుతున్న పరిస్థితిని చూస్తే అమ్మవారి ఆచార వ్యవహారాలను తుంగలో తొక్కడంతో పాటు తిరునాళ్లను కూడా మర్చిపోయే పరిస్థితి రాబోతుందన్నారు. గ్రామ దేవతలు దేవాదాయ శాఖ పరిధిలోకి రావు కాబట్టి గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను పై న్యాయస్థానంకు వెళ్తామన్నారు. గత ప్రభుత్వం గుడికి ఏ విధంగా సంబంధం లేని వాళ్లను కమిటీ సభ్యులుగా నియమించి తర్వాత రద్దు చేసుకున్న ఈ ప్రభుత్వంలో కూడా అదే కమిటీ ఉండడం ఏంటని ప్రశ్నించారు. అంకమ్మ గుడిని కాపాడుకోవాల్సిన బాధ్యత కందుకూరు ప్రజలందరి మీద ఉంది అని అన్నారు. అంకమ్మ గుడి దేవాదాయ శాఖ పరిధిలోకి వెళ్లిన తర్వాత అంకమ్మ గుడికి సంబంధించిన సాంప్రదాయాలు బదులు ఆలయ అధికారులు ఒక శాస్త్రీయత లేకుండా పల్లకి సేవలు అంటూ తమ పైత్యాన్ని ప్రదర్శించడం అంటే ఈ దేశ మూల సంస్కృతికి జీవనాధారమైన గ్రామ దేవతల ఆచార వ్యవహారాలను లేకుండా చేసే కుట్రగా మనందరం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా కందుకూరి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఒక రైతు పెట్టగా గ్రామ దేవతల ఆచార వ్యవహారాలను అర్థం చేసుకుని కందుకూరు అంకమ్మ గుడిని దేవాలయ సేకరించి తప్పించడంతో పాటు అంకమ్మ తిరునాళ్ల జరగడానికి అవసరమైన మున్సిపాలిటీ ఇచ్చిన ఖాళీ స్థలాన్ని తాత్కాలిక షాపులు నిర్వహణఖు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నానని అన్నారు. అంకమ్మ గుడి మీద ఆధారపడిన బృందావనం కాలనీ, ఆది ఆంధ్ర కాలనీ, చాకలి, బైండ్ల వాళ్ల కొమ్ముల వాళ్ళు, మంగలి వాళ్ల కుమ్మరి వాళ్ళు, పోతురాజులు ఇలా అమ్మవారి సేవ చేసే ప్రతి వర్గంకి తాత్కాలిక షాపులు కేటాయించగలిగితే వీళ్లందరూ అంకమ్మ గుడిని అంకమ్మ తిరునాళ్లను అంకమ్మ సాంప్రదాయాలను కాపాడే పరిస్థితి ఉంటుంది. కాబట్టి అంకమ్మ గుడి నిర్వహణ కందుకూరు ప్రజలకు వచ్చేలా అలాగే అంకమ్మ గుడి ఖాళీ స్థలంలో గుడికి సంబంధించిన వ్యక్తులు ఆధారపడేలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంటూరి నాగేశ్వరరావుని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ కందుకూరు నియోజకవర్గం కన్వీనర్ నేతి మహేశ్వరరావు, కందుకూరు అభివృద్ధి మండలి ఉపాధ్యక్షులు పాలేటి కోటేశ్వరరావు, అభివృద్ధి మండలి సభ్యులు తోకల వెంకటేశ్వర్లు, సీపీఐ కందుకూరు కార్యదర్శి భూసి సురేషన, సీపీఎం కందుకూరు పట్టణ అధ్యక్షులు గౌస్ భాషా, ముస్లింల కందుకూరు నియోజకవర్గ నాయకులు సయ్యద్ సుల్తాన్ భాష, కాంగ్రెస్ కందుకూరు నాయకులు నరేష్, అంకమ్మ గుడి మీ రాశి దారులైన తలపనేని నరసింహారావు, రైతు నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలపై వీధి వ్యాపారస్తులకు అవగాహన కల్పించండి



**బుచ్చి మే 23 ప్రభాతవార్త :** వీధి వ్యాపారులు,చిరు వర్తకుల కుటుంబాలకు ఆర్థిక సంక్షేమం కల్పించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై లబ్దిదారులకు అవగాహన కల్పించాలని బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ కమీషనర్ బాలకృష్ణా సూచించారు. బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ కార్యాయలంలో మెప్మా విభాగం సచివాలయ కార్యదర్శులకు వీధి వ్యాపారుల సంక్షేమంపై అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న కమీషనర్ మాట్లాడుతు చిరు వ్యాపారుల ఆర్థిక ప్రగతి కోసం రూపొందించిన వివిధ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, బయాయి మొత్తాలను సకాలంలో తిరిగి చెల్లించి మరింత మొత్తంలో రుణాలు పొందేందుకు అర్హతలు సాధించాలని సూచించారు. బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ పరిధిలోని వీధి వర్తకులు,చిరు వ్యాపారులు తోపుడు బండ్ల వర్తకులు తమ వ్యాపారాలకు అవసరమైన పెట్టుబడి మొత్తలను అధిక వడ్డిలకు వడ్డి వ్యాపారస్తుల వద్ద తీసుకొని చెల్లింపుల సమయంలో పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలపై ప్రజలకు అవగాహన పెంచాలని కమీషనర్ సూచించారు.వీధి వ్యాపారుల సర్వేను పూర్తి స్థాయిలో నగర పంచాయితీ పరిధిలో నిర్వహించి నిర్దేశించిన సమయంలోపు సమగ్ర నివేదికలను అందజేయాలని కమీషనర్ ఆదేశించారు.

## ఘనంగా సీమాంధ్ర బి.సి. సంక్షేమ సంఘం 11వ వార్షికోత్సవం

**నెల్లూరు కలెక్టరేట్, మే 23, ప్రభాతవార్త** సీమాంధ్ర బి.సి. సం క్షేమ సంఘం బి.సి. స్టూడెంట్సు కార్యాలయం నందు సంఘం 11వ వార్షికోత్స వం ఘనంగా నిర్వహించ డం జరిగినది. ఆఫీసు నందు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడ మైనది. విలేఖర్ల సమావేశంలో రా ష్ట్ర అధ్యక్షులు పులిపాయల శంకర య్య మాట్లాడుతూ సీమాంధ్ర బి.సి. సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యాప్తంగా బి.సి. కులాలకు అవగాహన సదస్సులు ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు వాటి వివరాలు తెలియజేయడం, పేద విద్యార్థులకు చేయూతనివ్వడం వృద్ధులైన వారికి వస్త్రాలు ఇవ్వడం, వృద్ధ మహిళలకు చీరలు, చలికాలం నందు రగ్గులు, దుప్పట్లు పంపిణీ చేయడం మరియు వృ ద్ధాశ్రమాలలో అందుల పాఠశాల నందు అన్న ప్రసాదకార్యక్రమాలు, బాలసదన్‌నందు పౌష్టికాహారం ఇవ్వడం వంటి కార్యక్రమాలు మరియు వేసవి కాలం నందు ప్రతి సంవత్స రం చలివేంద్రాల ఏర్పాటు చేయ డం వంటి కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుందని అన్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బి.సి. బాలికల బాలుర వసతి గృహాలకు సొంత భవాలు ఏర్పాటు చేసి మెరుగైన వసతులు ఏర్పాటు చేయాలని విద్యా హక్కు చట్టాన్ని ప్రతిష్టంగా అమలుచేయాలని బి.సి.విద్యార్థుల విద్యాబి వృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని అభివృద్ధి పథకాలు అమలు చేయాలని నెల్లూరు నందు గల బి.సి. భవనం శంఖు స్థాపనలకే పరిమితం అయినందున బి.సి. భవన్ పనులు చేయపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సి.వెంకటేశ్వర్లు,ఎన్.విజయ్‌కె.శేఖర్, ఎస్.శేఖరాచారి, కె.దయాకర్‌యాదవ్, ఎమ్ మొలకయ్య, పి.విజయ్కు మార్, బి. రవీంద్రయాదవ్, బి.చిన్నమ్మలు, డి. మౌనికా, ఏ. మురళి, షేక్. మస్తాన్ పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే రాక



**విడవలూరు, మే 23, ప్రభాతవార్త** : మండలంలోని జడ్పీ హైస్కూల్, ఆవరణం, విడవలూరు మండలం ఊటుకూరు పల్లిపాలెం గ్రామంలో సుం క్షిత మినరల్ వాటర్ ప్లాంట్లును తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యురాలు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రారంబి .స్తారని టిడిపి మండల నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్య క్రమాన్నికి కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కిశోరి వికాస అవగాహన కార్యక్రమం సూపర్వైజర్ నాగభూషణమ్మ



**కొడవలూరు, మే 23, ప్రభాతవార్త:** మండలంలోని గండవరం పంచాయతీ గ్రామంలో ఉన్న అంగన్‌వాడి మెయి న్ సెంటర్లో రాజుపాలెం సెక్టర్ ఐసి డిఎస్ సూపర్వైజర్ నాగభూషణమ్మ ఆధ్వర్యంలో కిషోరి బాలికలకు అవగా హన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్నత విద్య నైపుణ్యాలు పొందాలి తద్వారా మంచి భవిష్యత్తు ఉంటుందని సూచించారు. కిషోరి బాలికలను 18 ఏళ్ల తరువాత వివాహాలు చేయాలని తల్లులకు అవగాహన కల్పించారు. శిరీష, కౌసల్యమ్మ, కిషోరి బాలికలు పాల్గొన్నారు.

## హిందు స్మశానవాటికల్లో బోర్లకు మరమ్మత్తులు



**బిట్రగుంట,మే23,ప్రభాతవార్త:**బోగోలు మండలం విశ్వనాధరావుపేట మేజరుపంచాయతిలోని ఇబ్రహీం పేట ,కొత్తూరు గ్రామాల పరిదిలో హిందు స్మశాన వా టికల్లోని బోర్లకు శుక్రవారం మరమ్మత్తులు చేపట్టారు. స్మశానాల్లో బోర్ల మరమ్మత్తులకు గురికావడంతో అంత్యక్రియల కోసం ఇబ్బందులు పడుతున్న వైనాన్ని గ్రామ సర్పంచ్ గండూరి మంజుల దృష్టికి పోవడంతో వాటికి మరమ్మ త్తులు చేయించారు.

## జనవిజ్ఞానవేదిక నూతన కమిటి ఎన్నిక



**వరికుంటపాడు, మే23, ప్రభాతవార్త:** జనవిజ్ఞానవేదిక వరికుంటపాడు మం డలశాఖ నూతన అద్యక్షులుగ షేక్ కరిముల్ల,ప్రధానకార్యదర్శి డివి రమ ణయ్యలను ఏకగ్రీవంగ ఎన్నుకున్నా రు.స్థానిక ఎంపిడిఒకార్యలయ ఆవర ణలో జరిగిన జెవివి మండల మ హాసభను జిల్లా గౌరవఅద్యక్షుడు వైవి సుబ్బయ్య అద్యక్షతన నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిదులుగ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కె శ్రీనివాసులు,జిల్లా ప్రదానకార్యదర్శి చక్రపాణి,జిల్లా కల్చరల్ కమిటి కన్వీనర్ పిడుగు చెన్నకేశవులు పాల్గొ న్నారు.జెవివి చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలలో ప్రజలు భాగస్వాములు కావాలని మూడనమ్మకాలను విడనాడి శాస్త్ర విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని రాష్ట్ర వర్కింగ్ కమిటి ప్రసిడెంట్ కె శ్రీనివాసులు కోరారు .అనంతరం మండల నూతన కమిటిని ఎన్నుకోగ గౌరవఅద్యక్షులుగఎం సుబ్బారావు,వైవి సుబ్బ య్యలు, ఉపాద్యక్షులుగ పి రసూల్,ఎం ఆంజనేయులు,కోశాదికారిగ టి హాజరత్తయ్య,సమన్వయ కర్తలు వి చెన్నకేశ వులు,నాదేండ్ల రమణయ్యలతోపాటు 15మందితోకమిటిని ఎన్నుకున్నారు.ఈకార్యక్రమంలో సీనియర్ నాయ కులు నాగార్జునరావు,మానవతాసంస్థ కన్వీనర్ వెంకటేశ్వరరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగ వాహనాల తనిఖీ



**వరికుంటపాడు, మే23, ప్రభాతవార్త** : హెల్మెట్ల వాడకం తప్పనిసరని ఎస్ ఐ రఘునాద్ ఆద్వర్యంలో ము మ్మరంగ వాహనాల తనిఖీలు చేపటా ్టరు.స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట జా తీయ రహదారిపైవాహనాలను ఆపి వారివద్దనున్న రాకార్డులను పరిశీ లించడంతోపాటు బైక్‌పై వెళుతున్న వారికి హెల్మెట్లు వాడకంపై అవగా హన కల్పిస్తు జరిమానాలను విదించా రు.అదిక లోడుతో వెళుతున్న వాహనాలకు నిబందనలు పాటించని వారికి జరిమాలనాలు విదించడంతో పాటు రోడ్ భద్రతపై అవగాహన కల్పించారు.ఈసందర్బంగ ఎస్ఐ మాట్లాడుతు ప్రతి ఒక్కరు హెల్మెట్ విని యోగించాలని వాహనాలకు సంబందించి పూర్తిస్థాయి పత్రాలు అందుబాటులో వుంచుకోవాలని సూసించారు. కానిస్టేబుల్లు సుబ్బయ్య,రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బ్రదర్ జేమ్స్‌ను పరామర్శించిన జెర్మియా ప్రభాకర్



**కావలి రూరల్, మే23 ప్రభాతవార్త** తిరుపతి కళాశాలలో గాయపడిన బ్రద ర్ జేమ్స్‌ను కావలి పట్టణానికి చెందిన సర్కార్ జిల్లా లీగల్ అడ్వైజర్ బ్రదర్ జెర్మియా ప్రభాకర్ మరియు సియోను మందిరము దైవ సేవకులు బ్రదర్ విలియమ్ బూత్, విశ్వాసులు బ్రదర్ ఎలీషా, బ్రదర్ సత్యప్రతాప్, బ్రదర్ రేవంత్, బ్రదర్ అబ్రహా ములు శుక్రవారం తిరుపతిలోని బ్రదర్ జేమ్స్ ఇంటికి వెళ్లి పరామర్శించి జరిగిన సంఘటన విషయాలను అడిగి తెలుసుకోవడం జరిగింది.

## రేషన్ సరుకులను ఇంటివద్దనే ఇవ్వాలి



**కావలిరూరల్, మే23 ప్రభాతవార్త** రేషన్ సరుకులను ఇంటివద్దనే ఇవ్వడాన్ని ఆపవద్దని కావలి సామాజిక మహిళా కార్యకర్త సి.శారద తెలియచేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆమె మాట్లాడారు. ఏ ప్రభుత్వం ప్రవేశపెడితే ఏమని, రేషన్ సరుకులను లబ్దిదారుల ఇళ్లవద్దకే పంపిణి చేసే పద్దతిని కొనసాగించడం మంచిదని తెలియచేశారు. ప్రభుత్వానికి ప్రజాభిమానం పొందడానికి గొప్ప అవకాశమని, కొత్తగా ఏ మార్పులు చేసినా అవి ప్రజల ప్రయోజనాలకు ముప్పు కలిగించరాదని తెలియచేశారు. గతంలో సామాజిక పెన్షన్లు, ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకే చేర్చే వాలెంటీర్ల వ్యవస్థ ఉండేదని ఈ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం ప్రజలకు దగ్గరగా ఉండేదని తెలియచేశారు. కొత్త ప్రభుత్వం చేసే ఏ మార్పు అయినా ప్రజల ప్రయోజనాలకు ఆటంకం కలిగించరాదని తెలియచేశారు. రాష్ట్ర ప్రభుత్వం వాలెంటీర్ల వ్యవస్థను రద్దుచేసి ప్రజా ప్రయోజనాలకు భంగం కలిగిం చిందని, ప్రజలు ఆక్రోసిస్తుంటే మరో అడుగు వేసి ఇంటింటికి రేషన్ అందచేసే వాహనాలను తొలగిస్తున్నదనే వార్త పేద, బడుగు, బలహీన వర్గా లు, వృద్ధులు, దివ్యాంగుల వర్గాలలో ఆందోళన కలిగిస్తుందని తెలియచేశారు. రేషన్ షాపుల వద్ద గంటల తరబడి క్యూలల్లో ఎండల్లో, వానల్లో, చలిలో నిలబడే భయాన్ని కలిగిస్తుందని తెలియచేశారు. ముఖ్యమంత్రి ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించి వినియోగదారులకు కలిగిన ఆందోళనను తొలగించి ఇళ్లవద్దకే రేషన్ పంపిస్తామని హామీ ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

## నవోదయ శిక్షణా తరగతులు




**వింజమూరు, మే23, ప్రభాతవార్త** వింజమూరులోని శ్రీ సుబ్రహ్మణ్యం ఎడ్యుకేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో నవోదయ, సైనిక స్కూల్ ప్రవేశానికి శిక్షణా తరగతులు జూన్ నెల 2వ తేదీ నుండి ప్రారంభమవుతాయని అకా డమీ, డైరక్టర్ సురేందర్‌రాజు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మొట్టమొదటిగా తమ అకాడమీలో ఇంజనీరింగ్ ఎంట్రన్స్ పరీక్షకు శిక్షణ మొదలు పెట్టామని తరువాత నవోదయ మొదటి బ్యాచ్ తీసుకున్నామ న్నారు. నవోదయ మొదటి ప్రయత్నంలోనే ఆరుగురు విద్యార్థులు విజ యం సాధించి నవోదయ విద్యాలయంలో సీట్లు పొందారన్నారు. జిల్లా లోనే ఇదొక గొప్ప విజయమని ఆయన తెలిపారు. అదే విధంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులను దేశభక్తి వైపు మరలచేందుకు సైనిక స్కూల్లో ప్రవేశం కల్పించేందుకై సైనిక శిక్షణ కూడా ప్రస్తుత సంవత్స రం ప్రారంభించామన్నారు. ఇక్కడ ఆయా పాఠశాలల్లో ప్రవేశం కోసమై తగిన విధంగా శిక్షణ ఇచ్చి విజయవంతంగా సీట్లు పొందే విధంగా చేస్తామన్నారు. ము ఖ్యంగా ఈ ప్రాంతం వెనుకబడిన ప్రాంతం భవిష్యత్తులో విద్యార్థులు ఏ కోర్సు లు చదవాలో తెలియనటు వంటి పరిస్థితులు ఉన్నాయి కనుక వారికి ఇలాంటి తక్కువ ఫీజులతో కోచింగ్‌ను పరిచయం చేసి వారి జీవి తాలలో వెలుగులు నింపాలన్నదే సుబ్రహ్మణ్యం ఎడ్యుకేషనల్ అకాడమీ లక్ష్యమన్నారు. కనుక ఈ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించి తమ బిడ్డలుగా బంగారు భవిష్యత్తుకు బాట వేయాలని ప్రస్తుతం అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు.

## బాలికల్లో ఉన్నతవిద్యాప్రమాణాలు పెంపొందించాలి



**జలదంకి,మే23,ప్రభాతవార్త:**కిశోర వికాస కార్యక్రమం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాదివేస్తుందని వింజమూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ జలదంకి సెక్టార్ సూపర్‌వైజర్ హైమావతి పేర్కొన్నారు.స్థానిక ఎస్‌సిహెచ్ అంగన్‌వాడి కేంద్రంలో శుక్రవారం కిషోరి వి కాసం సమ్మర్ స్పెషల్ క్యాంపులో భాగంగ ఉన్నత విద్యా నైపుణ్యాలు కెరీర్ మార్గదర్శ కాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్బంగ సూపర్‌వైజర్ మాట్లాడుతు బాలికలు ఉజ్వల,ఆరోగ్యకరమైన సాదికారిత దిశగ ఎదగాలంటే మనమందరం సమిష్టి కృషితో చేయూత నివ్వాల్సి న అవసరం ఎంతైన వుందన్నారు.యుక్త వయస్సులో ఉండే అమ్మాయిలను ఉన్నతవిద్య అభ్యసించేందుకు తల్లి,దండ్రలు ప్రోత్స హిస్తే పిల్లల భవిత వెలుగులతో నిండుతున్నారు.పల్లెల్లో తల్లిదండ్రలు ప్రాదమిక విద్య అనంతరం ఇంకేముందిలే బాలికేకదాయని బడులను మాన్పించి వారిని చాకిరికి అలవాటు చేసి జీవితాలను అందకారం చేస్తారని అన్నారు.అది ఒకప్పటి విదానం ప్రస్తుతం బాలికలు అన్నిరంగాలలో ఎంతో నైపుణ్యాలు కనపర స్తు ఉన్నత ప్రమాణాలను అందుకుంటు న్నా రని కావున పాత అలోచనా విదానానికి స్వస్తిపలికి బాలికల్ని ప్రోత్స హించాలని పిలుపుని చ్చారు.అంతే కాకుండ బాల్య వివాహాలు చేయడంవల్ల పిల్లలు మానసికంగ శారీరకంగ సామార్థ్యం వుండదని ఫలితంగ కుటుంబకలహాలు,గొడవలకు దారితీసి జీవితాలు చిన్నాభిన్నమౌతాయని విశదీకరించారు.ఈకార్యక్రమంలో కిషోరబాలికలతోపాటు తల్లులు ఆశావర్కర్ ఒంగోలు పద్మ,ఆయమ్మ ప్రమీల తదితరలులు పాల్గొన్నారు.

## రైతులతో ఎంపిడిఓ సమావేశం



**కలిగిరి,మే23, ప్రభాతవార్త;** జాతీయ ఉపాది హామీ పథకము ద్వారా రైతు లకు సమకూరే వసరులపై శుక్రవారం ఎంపిడిఓ ప్రత్యూష రైతులతో సమావే శమైనారు. ఉపాది హామీ పథకంలో బాగంగా ప్రభుత్వం రైతులకు సబ్సిడీ రూపంలో వివిదరకాల పథకాలను ప్రవే వపెట్టింది. వాటిలో పండ్లతోటల పెం పకం, పూల మొక్కల పెంపకం, గడ్డిపెంపకం, చెట్లమొదళ్ల పాదులు చేసే పథకాలపై రైతులకు ప్రభుత్వం అవ గాహన కల్పించి ఉత్సా వంతులైన రైతులనుండి దరకాస్తులు స్వీకరించే క్రమంలో శుక్రవారంనుండి గ్రామ పంచాయి తీలలో గ్రామ సభలు నిర్వహిస్తుంది. అందులో బాగంగా కలిగిరి మండలంలోని వెలగపాడు,అ నంత పురం,కావలిముస్తాపురంపంచాయితీలలో యంపిడిఓ ఆద్వర్యంలో గ్రామ సభలను ఏర్పాటు చేశా రు. ఈకా ర్యక్రమాలకు గ్రామసర్పంచిలు ,రైతులు, ఉపాది హామీ సిబ్బంది గ్రామ సచివాలయ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ ప్రత్యూషమాట్లాడుతూ ప్రభుత్వం రైతుసోదరులకు కల్పిం చిన ఈఅవకాశాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరచుకోవాలని వీటికోసం దరకాస్తులు చేసుకోదలచిన వారు 5ఎకరాలలో పలున్న రైతులై ఉండాలన్నారు. దీనికి సంభందించినచిన్న సన్నకారు రైతులగా ఉన్నట్లు మం డల అధికారుల నుండి చిన్నసన్నకారు రైతు సర్టిఫికెట్‌తో దరకాస్తులు చేసుకోవాలన్నారు. అదేవిదంగా ఉపాది యకూలీలకుసంభందించిన సమావేశంకూడా ఈగ్రామ సభలోనే నిర్వహిొంచినట్లు ఎంపిడిఓ తెలిపారు. కాగా కొందరు రైతులు గ్రామసభలోనే దరకాస్తులు చేసుకున్నట్లు ఎంపిడిఓ తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పర్వత రెడ్డి



**నెల్లూరు రూరల్, మే 23, ప్రభాతవార్త** నెల్లూరు మినీ బైపాస్ రోడ్‌లోని జిపి ఆర్ కళ్యాణ మండపంలో వైసిపి నా యకులు కుమార్ రెడ్డి సోదరులు మన్నెంగి సూర్యనారాయణ రెడ్డి కుమా రుడి వివాహ వేడుకకు వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వ తరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భం గా వివాహ వేడుకకు హాజరైన పలువురిని చంద్రశేఖర్ రెడ్డి కలుసుకొని వారితో ఆప్యాయంగా మాట్లాడారు.

## భారతదేశ శక్తి సామార్థ్యాలకు నిదర్శనం ఆపరేషన్ సిందూర్

### బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి




**చేజర్ల మే 23 ప్రభాతవార్త** ఆపరేషన్ సిందూర్‌తో భారత సైనికుల వీరోచిత పోరాట పటిమ యావత్ భారతదేశం శక్తి సామార్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పామని ఇది భారత సైనికుల ఘన కీర్తి అని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిది కర్నాటి ఆంజనేయరెడ్డి పేర్కున్నారు. ఆపరేషన్ సిందూర్ విజయాన్ని గర్విస్తు భారత సైనికుల పరాక్రమాన్ని కొనియాడాతు.దేశ భక్తికి ప్రతీకగా చేజర్లలలో శుక్రవారం సాయింత్రం తిరంగా యాత్ర నిర్వహించారు. తిరంగా యాత్రకు ముఖ్య అతిధులుగా ఎన్‌డిఎ కూటమి నాయకులు సోమశిల ప్రాజక్టు కమీటి చైర్మన్ వేలూరు కేశవ చౌదరి ఆత్మకూరు జనసేన సేన పార్టీ ఇన్‌చార్జి నలిశెట్టి శ్రీదర్ పాల్గోన్నారు.ఈ తిరంగా యాత్ర ప్రభుత్వ కార్యాలయం నుండి చేజర్ల బస్టాండ్ సెంటర్ వరకు తిరంగ యాత్ర నిర్వహించారు.భారతదేశం కోసం ప్రాణాలు అర్పించిన యుద్ధ వీరుడు మురళీ నాయక్ ,పహల్గాం ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన రాష్టానికి చెందిన మధుసూదన్ రావు చంద్రమౌళి అమర్ రహే అంటు బావోగ్వేదంతో జోహర్లు అర్పిస్తు నినాదాలు చేశారు. అనంతరం చేజర్ల బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కర్నాటి ఆంజనేయరెడ్డి మాట్లాడుతు ఉగ్రవాదులపై వీరోచితంగా పోరాడిన సైనికులకు యావత్ భారతదేశం అండగా ఉంటుందని భరోసా ఇస్తు దేశ ఔనత్యాన్ని భారతీయు ఐకమత్యాన్ని దేశవ్యాప్తంగా చాటి చెబుతు తిరంగ యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మన దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయాలని పాకిస్తాన్ పన్నాగం పన్నిందని అన్నారు. ఉగ్రవాదాలు దాడికి ప్రతికారంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టామని ప్రపంచ దేశాలు ముందు మోకరిల్లేలా బుద్ది చెప్పేమని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌ని మహిళలు 25 నిమిషాలలో విజయవంతంగా నిర్వహించారని యావత్ దేశం గర్వపడుతుందని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్ ఆర్ది వ్యవస్థ కుప్ప కూలిందని తెలిపారు. భారత ప్రధాని నరేంద్రమోడీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకునే ప్రతి నిర్ణయానికి యావత్ భారతదేశం అండగా ఉంటుందని పేర్కున్నారు. జనసేన పార్టీనాయకులు నలిశెట్టి శ్రీదర్ మాట్లాడుతు ఆర్టికల్ 320 రద్దు తరువాత మత సామరస్యానికి ప్రతీకగా జమ్ముకాశ్మీర్‌లో మతం అడిగి మరి చంపడం భారతదేశం చరిత్రలో అత్యంత దురదృష్టకరమని అన్నారు. భారతదేశంలో మత కల్లోలాలు సృష్టించాలన్న ఆలోచనతో పాకిస్తాన్ ఈ చర్యకు ఒడికట్టిందని అన్నారు. ఈకుట్రకు ప్రతీకారంగా ప్రధానిమోదీ ఆపరేషన్ సిందూర నిర్వహించి పాకిస్తాన్ ఉగ్రవాద శిబిరాలను ద్వంసం చేశారని అన్నారు. టిడిపినాయకులు ఏలూరు కేశవ చౌదరి మాట్లాడుతు యావత్తు భారత దేశం కళ్ళ ద్దుకునే లా భారతదేశం ఆపరేషన్ సిందూర్ చేపట్టిందని అన్నారు.దేశంలోని ప్రజలందరు మత సామరస్యాలతో ఐకమత్యాలతో కలిసి వుంటారని తెలిసిందన్నారు. ఈకార్యక్రమంలో ఎన్‌డిఎ కూటమి నాయకులు,రావి పెంచలరెడ్డి, రావి లక్ష్మీనరసారెడ్డి,బూదళ్ళ వీరరాఘవరెడ్డి,కుంకు బాలయ్యనాయుడు,బత్తల కృష్ణయ్య, గుండాల విజయ్‌బాస్కర్‌రెడ్డి, తహసిల్దారు బి .మురళీ, జయంతుల నాయుడు,వేణుగోపాల్‌నాయుడు,పలుశాఖల అధికారులు నాయకులు పాల్గోన్నారు.

## సచివాలయ ఉద్యోగులు విధి నిర్వహణలో నిర్లక్ష్యం సహించేది లేదు



**కోవూరు, మే 23 ప్రభాతవార్త :** అసలు సచివాలయ ఉద్యోగుల్లో బాధ్యత ఉందా.. సర్వేలు ఎందు కుఆలస్యం అవుతున్నాయి. విధు లు సక్రమంగా నిర్వహిస్తున్నా రా.. లేదా కథలు చెప్తే సరి పో తుందా.. వినేదానికి ఎవరు లేరు ఇక్కడ.. అంటూ సచివాలయ ఉద్యోగులపై డిప్యూటీ సీఈవో మోహన్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోవూ రు గ్రామ పంచాయతీ సచివాలయాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయ ఉద్యోగులతో మాట్లాడుతూ సర్వే రిపోర్టు సక్రమంగా పెట్టరు.. బాధ్యత లేదు.. అసలు క్లస్టర్ సర్వేలో మృతులు మైగ్రేషన్ లిస్టు మీ దగ్గర ఉందా అని ప్రశ్నించారు. పంచాయతీ కార్యదర్శులు ఏం చేస్తున్నారు.. మీపై బాధ్యత లేదా.. ఇలా ఉంటే ఎలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తీరు మార్చుకోకపోతే షోకాస్ నోటీసులు తప్పవు అని ఈ సందర్భంగా ఆయన సచివాలయ ఉద్యోగులకు హెచ్చరికలు జారీ చేశా రు. మీకు కష్టమైన పని ఏమీ అప్పజెప్పలేదు.. ఈ కార్యక్రమానికి కూడా మీరు చేయకపోతే ఎలా.. ఇప్ప టికైనా తీరు మార్చుకుని ప్రభుత్వం ఇచ్చిన సర్వేల విషయంలో నిర్లక్ష్యం చూపకుండా పారదర్శకంగా చేప ట్టాలని ఈ సందర్భంగా ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ పరిశీలనలో ఆయన వెంట ఎంపీడీవో శ్రీహ రిరెడ్డి, ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

## రేషన్ పంపిణీ సక్రమంగా జరగాలి

### - నిర్దేశించిన వేళలు తప్పనిసరి



**కోవూరు,మే 23 ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామాలకు సంబం ధించిన చౌక డిపో డీలర్లు జూన్ నెల నుంచి రేషన్ పంపిణీ సక్రమంగా చేపట్టే లా తగు చర్యలు తీసుకోవాలని తహసీ ల్దార్ నిర్మలా నంద బాబా తెలిపారు. కోవూ రులోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్ర వారం మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన చౌక డిపో డీలర్లు, వీఆర్వోలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రతి రేషన్ షాపు ముందు ప్రత్యేకమైన బోర్డు ఏర్పాటు చేయడమే కాకుండా అందులో స్టాక్ వివ రాలు, వస్తువుల ధరలు తప్పక నమోదు చేయాలన్నారు. అదేవిధంగా లైసెన్స్ కూడా తప్పనిసరిగా తీసు కోవాలన్నారు. ముఖ్యంగా నిర్దేశించిన వేళల్లో సరుకులు కార్డుదారులకు పంపిణీ చేయాలన్నారు. తూనికలు, కొలతలలో తేడా రాకుండా సరుకులు అందించాలన్నారు. కార్డుదారులతో మర్యాదగా వ్యవహరించాలన్నారు. ప్రతి నెల తహసీల్దార్ నాలుగు షాపులు, ఎన్‌ఫోర్స్ మెంట్ డిప్యూటీ తహసీల్దార్ 10 షాపుల్లోతప్పక తనిఖీలు చేయాలన్నారు. ఈ తనిఖీ సందర్భంగా ఏమైనా అవకతవకలు ఉంటే అటువంటి డీలర్లపై 6ఏ కేసు నమోదు చేయడమే కాకుండా క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయడం జరుగుతుందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని డీలర్లు తమకు ఇచ్చిన అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని సకాలంలో సరుకులు పంపిణీ చేయాలన్నారు. డీటీ బాలకోటమ్మ, డిప్యూటీ తహసీల్దార్ నాజర్, రేషన్ డీలర్లు ఉన్నారు.

## చదువుకుంటేనే ఉజ్వల భవిష్యత్తు



**కోవూరు, మే 23 ప్రభాత వార్త :** సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించాలంటే చదువు ఒక్కటే ప్రధాన ఆయుధమని ఐసీడీ ఎస్ సూపర్‌వైజర్ ప్రస న్నతెలిపారు. కోవూరు మం డలం గంగవరం గ్రామ పం చాయతీ శ్రీనివాసపురం గిరిజ న కాలనీలో కిశోరి వికాసం కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికలకు విద్య, తదితర అంశాలపై అవగాహన కల్పిం చే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానంగా బాలికలు చదువు పట్ల నిర్లక్ష్యం వహించకుండా చదివితేనే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులు తమ ఆడబిడ్డలను కూడా చక్కగా చదివించాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. సామా జిక ఎదు గుదలకు విద్య ప్రధానమైనదన్నారు. విద్య స్థిరమై న,సంతోషకరమైన జీవితానికి పునాది వంటిదని ఈ సంద ర్భంగా ఆమె కిశోర బాలికలకు తెలియజేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## ఎల్ఎన్‌జి కార్యక్రలాపాలను విస్తరించిన థింక్‌గ్యాస్

**నెల్లూరు,మే23 ప్రభాతవార్త–విద్య** వినియోగదారులకు మెరుగైన సొవలను అందించేందుకు తమ సంస్థ ఎల్ఎన్‌జి కార్యక్రమాలను విస్తృతం చేయటం జరిగిందని థింక్‌గ్యాస్ ఎండి,సిఈఓ అభిలేష్ గుప్తా పేర్కొన్నారు. శుక్రవారం నగరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దేశంలోనే ఎంతో పేరుగాంచిన తమ సంస్థ బోపాల్‌లోని బాగ్రోడాలో ఎల్ఎన్‌జి సేవలను విజయవంతంగా నిర్వహిస్తుందన్నారు. దీని విజయంతో తమ స్టేషన్స్‌ను విస్తరింటం జరిగిందన్నారు. ఆంధ్రాలోని అనంతపురం, నెల్లూరు, తమిళనాడులోని కాంచీపురం ప్రాంతాల్లో ఈ ఎల్ఎన్‌జి స్టేషన్స్‌ను ఏర్పాటుచేయటం జరుగుతుందన్నారు. సెప్టెంబరు 25 నాటికి ఈ స్టేషన్స్ పూర్తిస్థాయిలో వినియోగంలోకి వచ్చి సేవలు అందించటం జరుగుతుందని, అలాగే డిసెంబరు 25 నాటికి మరో మూడు నూతన ఎల్ఎన్‌జి స్టేషన్స్‌ను ఏర్పాటుచేసేందుకు సన్నాహకాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ ఆరు నూతన ఫిల్లింగ్ హబ్‌లు, పాయింట్లతో వాణిజ్య విభాగంలో వినియోగదారులకు అత్యంత తక్కువ దరలకు తమ సేవలు అందించేందకు కృషిచేస్తున్నామన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 18 ఎల్‌సిఎన్‌జి స్టేషన్స్‌ను విజయవంతంగా నిర్వహించటం జరుగుతుందన్నారు. వినియోగదారులు తమను ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఒంటి వాహనంపైన దర్శిన మిచ్చిన హనుమంతుడు



**సంగం మే 23 ప్రభాతవార్త** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలో ని సీతా లక్ష్మణ సమేత ఆత్మారా మస్వామి వారి సన్నిధిలో కొలువైవున్న అభయాంజనేయస్వామి వారు ఒంటి వాహనంపైన భక్తులకు దర్శం మిచ్చారు. స్వామి వారిని పరిమళ పుష్పలాతో అలంకరించారు.హనుమజ్జయంతి పురస్కరించుకొని గ్రామో త్స వం నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా జగన్నాథం వెంకటేశ్వర్లు, జగన్నాథం ఏడుకొండలు, జగన్నాథం వెంకట నరసయ్య కుటుంబసభ్యులు వ్యవహారించారు.ఈ సందర్భంగా ఏడుకొండలు మాట్లాడుతు గత నాలుగు సంవత్స రాల క్రితం స్వామి వారికి ఒంటి వాహనాన్ని తీసి ఇవ్వడం జరిగిందని అన్నారు. నాటి నుండి హనుమజ్జయంతి ఉభయాన్ని తాము నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వామి వారి ఆశీస్సు లు ప్రతి ఒక్కరిపైన ఉండాలని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గోని ప్రసాదాలు స్వీకరించారు.

## దాసును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**కావలిరూరల్, మే23 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం పెద్దనట్టు గ్రామానికి చెందిన వాయిల కిష్టయ్య కుమారుడు వాయిల దాసు ఇటీవల కరెంట్‌షాక్‌కు గురై కావలి పట్టణంలోని డాక్టర్ ఉమాచంద్ హాస్పిటల్‌నందు చికిత్స పొందుతున్న సందర్భంగా శుక్రవారం కావలి నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి, కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి వైద్యశాలకు వెళ్లి వాయిల దాసును పరామర్శించారు. వైద్యశాల డాక్టర్ ఉమాచంద్‌ను దాసు ఆరోగ్యపరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి మహిళ శ్రామికులకు రక్షణ కల్పించాలి

### - డ్వామా పిడిని కలిసి వినతి పత్రం అందజేసిన నిజ నిర్ధారణ కమిటీ జిల్లా సభ్యులు



**నెల్లూరు కలెక్టరేట్, మే 23, ప్రభాతవార్త** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వంద రోజుల పనులకు సంబంధించి జిల్లాలో ఉపాధి హామీ పనులు చేసేవారిలో ఎక్కువ శాతం మహిళలు ఉన్న ఉపాధి మహిళ శ్రామికులకు రక్షణ కల్పించాలని శుక్రవారం జిల్లా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. గంగా భవానిని వారి కార్యాలయంలో ఉపాధి హామీ పనుల నిజ నిర్ధారణ కమిటీ జిల్లా కన్వీనర్ కొప్పాల రఘు, కో కన్వీనర్ మీదురు కళ్యాణ్ సుందర్ కలిసి వినతి పత్రం అందజేసారు. ఈ మేరకు కొప్పాల రఘు మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం, చందర్లపాడు గ్రామానికి చెందిన మాధురి అనే ఉపాధి శ్రామికురాలు ఉపాధి పనుల మాస్టర్లు విషయంలోను, అలాగే పనుల విషయంలోనూ ఆమె ఫీల్డ్ అసిస్టెంట్‌ను ప్రశ్నిస్తూ ఉండేదని దీనిని మనసులో పెట్టుకున్న అక్కడి ఫీల్డ్ అసిస్టెంట్ ఆమెను అసభ్య పదజాలాలతో దూషిస్తూ, పది మందిలో కించపరిచేలా మాట్లాడేవాడని దీంతో తీవ్రమనస్థాపం చెందిన మాధురి సెల్ఫీ వీడియో రిలీజ్ చేస్తూ, పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆంధ్ర ప్రజలను కలవరపరుస్తుందని తెలిపారు. ఈ క్రమంలోనే జిల్లాలో ఎక్కువ శాతం కలిగిన మహిళ శ్రామికులు పట్ల ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏపీవోలు, ఇతర సిబ్బంది, అధికారులు ఉద్దేశపూర్వకంగా ఒత్తిళ్ళకి గురి చేయడం లేదా కక్ష సాధింపులకు పాల్పడి మహిళలను అసభ్య పదజాలాలతో దూషిస్తూ, పది మందిలో అవమానపరిచే విధంగా మాట్లాడడం లేదా వారిపై భౌతిక దాడులు చేయించడం, రాజకీయ ఒత్తిళ్లకు గురిచేసే వారిపై జిల్లా ఉన్నధికారులకు ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని అట్రాసిటీకి గురికాబడిన ఉపాధి మహిళ శ్రామికులకు వారి కుటుంబ సభ్యులకు పోలీసు అధికారులచే రక్షణ కల్పించి స్థానిక మండల ఎంపీడీవో అధికారుల ఫిర్యాదుల ద్వారా కేసుల నమోదు చేయించి న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా జిల్లాలో ఎస్టీ గిరిజన వర్గాలకు చెందిన వారిని గుర్తించి కొత్త జాబ్ కార్డులు ఎక్కువ శాతం పెంచి ఉపాధి పనులు కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. నిజనిర్ధారణ జిల్లా కమిటీ మెంబర్ (విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు) శేషం సుదర్శన్, కార్యవర్గ సభ్యులు ఏ రాజేష్, చిన్న అంజిల్ తదితరులు పాల్గొన్నారు.

## చౌక దుకాణం ఆకస్మిక తనిఖీ : తహసిల్దార్



**కొడవలూరు, మే 23, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఒకటో నెంబర్ రేషన్ దుకాణాన్ని శుక్రవారం తహసిల్దార్ స్ఫూర్తి రెడ్డి ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా చౌక దుకాణం డీలర్‌తో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించే చౌక బియ్యం ప్రజలకు క్రమం తప్పకుండా ప్రతినెల సమయపాలన పాటిస్తూ పంపిణీ చేయాలని సూచించారు. రేషన్ బియ్యం పంపిణీలో అవకతవకలు జరిగితే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ సునీల్ రెడ్డి, స్థానిక వీఆర్వో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు మండలాలను నెల్లూరు డివిజన్లో కలుపుతా : ఎమ్మెల్యే



**విడవలూరు, మే 23, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రజలకు అన్ని విధాలుగా సంక్షేమ పథకాలకు శ్రీకారం తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నెల్లూరు విపిఆర్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో మినీ మహానాడు కార్యక్రమం ఏర్పాటు చేసారు. కోవూరు నియోజకవర్గ నాయకుల ఆధ్వర్యంలో వందల సంఖ్యలో ప్రజలు పాల్గొని మినీ మహానాడు కార్యక్రమంని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యేకి నాయకులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రిని అన్యాయంగా జైల్లో పెట్టినారు, న్యాయం కోసం పోరాడి తండ్రిని జైలు నుంచి విడిపించి తీసుకొచ్చి వారి పరిణితి చాటుకున్న మంత్రి లోకేష్ ను కొనియాడారు. విడవలూరు మండలం పంచాయతీ బీచ్ టూరిజం మోలిక సదుపాయాలు అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కావలి రెవెన్యూ డివిజన్ లో కలిపిన విడవలూరు, కొడవలూరు మండలాలను నెల్లూరు రెవెన్యూ డివిజన్లో కలిపేందుకు కృషి చేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి అడపాల శ్రీధర్ రెడ్డి, మండల అధ్యక్షులు ఏటూరు శ్రీహరి రెడ్డి, డిసి చైర్మన్ పాశం శ్రీహరి రెడ్డి, ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి సత్య వోలు సత్యం రెడ్డి, కొమ్ము శ్రీధర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రూపు మారిన సాంఘిక సంక్షేమ వసతి గృహాలు



**కోవూరు, మే 23 ప్రభాతవార్త** : కోవూ రులోని సాంఘిక సంక్షేమ బాల బాలికల వసతి గృహ సముదాయాలు నూతన రూ పుకు చేరుకున్నాయి. గత ఐదు సం వత్సరాల వైసీపీ పాలనలో ఈ సాంఘిక సంక్షేమ వసతి గృహాల అభివృద్ధిపై ఏ మాత్రం దృష్టి సారించిన దాఖలాలు లేవు. ఫలితంగా విద్యార్థినీ, విద్యార్థులు అనేక అవస్థలతో కాలం వెళ్లదీయాల్సిన పరిస్థితి ఏర్పడింది. బాత్రూమ్‌లకు డోర్లు ఉండవు.. సకాలంలో నీళ్లు రావు.. ఎప్పుడు వేసిన పెయింట్లతో వెలసిపోయినసాంఘిక సంక్షేమ వసతి గృహాలు గతంలో ఉండగా.. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటి రూపు రేఖలు మారిపోయాయి. బాత్రూమ్‌లకు డోర్లు, విద్యుత్ సరఫరా, మంచినీటి సరఫరా, అన్ని గదులకు నూతనంగా రంగులు వేసి దోమలు రాకుండా కిటికీలకు మెష్‌లు కూడా ఏర్పాటు చేశారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. గతంలో అధికారుల వద్దకు ఈ సమస్యలు అనేకసార్లు తీసుకువెళ్లినా ఫలితం లేదని ఈ సందర్భంగా తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఈ ప్రభుత్వంలో వసతి గృహ రూపురేఖలే మారిపోయాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రతీ ఇంటి నిర్మాణ అనుమతులను పరిశీలించండి

### - కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్,మే 23 ప్రభాతవార్త** :నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని ప్రతీ భవనానికి నిర్మాణ అనుమతులను పరిశీలించి, అనధికార, అక్రమ కట్టడాల వివరాలను నివేదించాలని కమిషనర్ వై.ఓ నందన్ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించారు. నెల్లూరు నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులకు నిర్దేశించిన దైనందిన కార్యక్రమాల తనిఖీలలో భాగంగా కమిషనర్ స్థానిక 18,19, 20 డివిజన్లు రామలింగాపురం, ముత్యాల పాలెం, గోమతి నగర్, శ్రీహరి నగర్, అరవింద్ నగర్, ఇస్కాన్ సిటీ తదితర ప్రాంతాలలో శుక్రవారం ఆకస్మికంగా పర్యటించారు. రీ సర్వే కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్క వార్డు సచివాలయ కార్యదర్శి తమ పరిధిలోని ఇంటింటికి తిరిగి భవనాల నిర్మాణ అనుమతులు, అసెస్మెంట్ డిమాండ్, తాగునీటి కుళాయి కనెక్షన్ తదితర వివరాలను పరిశీలించాలని, వివరాలన్నిటిని సమగ్రంగా ఉన్నతాధికారులకు నివేదించాలని సూచించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో భవనాలను కమిషనర్ పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది ద్వారా కొలతలు వేయించి, ప్రస్తుత నిర్మాణాన్ని పట్టణ ప్రణాళిక విభాగం నుంచి తీసుకున్న నిర్మాణ అనుమతులతో పోల్చి చూశారు. నిర్మాణ కొలతలకు రెవెన్యూ విభాగం వారు అందించిన అసెస్మెంట్ డిమాండ్ ను సరి చూసారు. డివిజన్ వ్యాప్తంగా అన్ని డ్రైను కాలువలలో పూడికతీత పనులు, సిల్ట్ ఎత్తివేత కార్యక్రమాలను క్రమం తప్పకుండా చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. ఇస్కాన్ సిటీ ప్రాంతంలో నూతనంగా నిర్మాణమైన సిసి రోడ్డు నాణ్యతను కమిషనర్ తనిఖీ చేశారు. డివిజన్ పరిధిలోని ఇతర సివిల్ వర్క్స్ అన్నిటిని నిర్దేశించిన సమయంలోపు పూర్తి చేయాలని ఆదేశించారు.

## 2029లో వైసీపీకి అంత్యక్రియలే

- టీడీపీలో కొనసాగుతున్న ఎన్టీఆర్ బ్రాండ్
- దేశానికే దిక్సూచిగా చంద్రబాబు నాయుడి విజన్
- ఏపీ అభివృద్ధి, కార్యకర్తల సంక్షేమం విషయంలో తాత, తండ్రికి ధీటుగా లోకేష్‌బాబు
- మూడు తరాలతో కలిసి పని చేసే అవకాశం నాకు లభించింది
- పెద్దాయన ఎన్టీఆర్‌ను భారతరత్నతో గౌరవించాలి



**నెల్లూరు,మే 23, ప్రభా తవార్త –వైద్యం** నెల్లూరులోని ఏపీఆర్ కన్వెన్షన్‌లో నిర్వహించిన టీడీపీ జిల్లా మహానాడులో పొలిట్ బ్యూరో సభ్యులు, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. మహానడు అంటేనే తెలుగుదేశం పార్టీలో నూతనోత్సాహం అన్నారు. ఆ రోజుల్లో హైదరాబాద్‌లో నిర్వహించిన మహానాడుల్లో నాంపల్లి నుంచి నిజాం గ్రౌండ్స్ వరకు ర్యాలీగా నడిచిపోయిన రోజులు ఎప్పటికి గుర్తుంటాయి. పెద్దాయన ఎన్టీఆర్ ఆశీస్సులతో దూబగుంట రోశమ్మ బాటలో సారా వ్యతిరేక ఉద్యమంలో రాజకీయాలకు అతీతంగా పాల్గొన్నాం, అఖిల పక్ష సారా వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్‌గా వ్యవహరించాను. ఉమ్మడి ఏపీలోని 22 జిల్లాలో సారా వేలం పాటలు నిర్వహిస్తే, ఒక్క నెల్లూరు జిల్లాలో మాత్రం వేలం జరగకుండా విజయవంతంగా అడ్డుకున్నాం అన్నారు. నెల్లూరు మహిళల పోరాట పటిమ చూసిన ఎన్టీఆర్ వీఆర్సీ మైదానం నిర్వహించిన సభ సందర్భంగా సారా నిషేధంతో పాటు సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తానని మాటిచ్చి నిలబెట్టుకున్నారు. తెలుగుదేశం పార్టీలో మొదటి నుంచి ఆ బ్రాండ్ కొనసాగుతూనే ఉంది. విజన్, హైటెక్ సిటీ, ఐటీ, అభివృద్ధి, పరిశ్రమలు అంటేనే నారా చంద్రబాబునాయుడు గుర్తుకొస్తారు. గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు ఐటీ అభివృద్ధి విషయంలో చంద్రబాబు నాయుడిని ఫాలో అయ్యానని పీఎం నరేంద్రమోడీ చెప్పడం తెలుగు ప్రజలందరికి గర్వకారణం. ఇప్పుడు మూడో తరంలో యువ నాయకుడు నారా లోకేష్‌బాబు నాయకత్వంలో పని చేసే అవకాశం కూడా మాకు దక్కింది. ఇటీవల నెలకొన్న యుద్ధ పరిస్థితుల్లోనూ నారాలోకేష్ బాబు కుటుంబానికి నరేంద్ర మోడీ రెండు గంటల పాటు ఆధిత్యమివ్వడం గొప్ప విషయం అన్నారు. లోకేష్‌బాబులోని నాయకత్వ లక్షణాలు, పోరాటపటిమ, అభివృద్ధి కోసం పడుతున్న తపనను మోదీ గుర్తించారు. జగన్‌రెడ్డిపాలన సాగిన ఐదేళ్లలో రాష్ట్రం సర్వనాశనమైపోయింది. జూన్ 4న వెన్నుపోటు దినంగా ప్రకటిస్తామని జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించడం హాస్యాస్పదం అన్నారు. 2029 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు వైసీపీకి అంత్యక్రియలు నిర్వహించబోతున్నారు. రూ.60 కోట్ల బోఫార్స్ కుంభకోణం రూ.60కోట్ల 2 జీ స్కామ్‌తో కాంగ్రెస్ పార్టీ నామరూపాలు కోల్పోయింది. రూ.150 కోట్ల లిక్కర్ స్కామ్‌తో ఢిల్లీ సీఎం, డిప్యూటీ సీఎం, ఎంపీలు ముఖ్య నాయకులు జైళ్లలో మగ్గిపోయారు. ఏపీలో వైసీపీ హయాంలో రూ.3200 కోట్ల మద్యం స్కామ్ జరిగిందని సిట్ పక్కా ఆధారాలతో తేల్చింది. అధికారిక విక్రయాలతో రూ.3200 కోటన అవినీతి జరిగితే, అనధికారికంగా జరిపిన విక్రయాల రూపంలో రూ.10 వేల కోట్ల కుంభకోణం జరిగింది. మద్యం స్కామ్‌లో అడ్డంగా బుక్కయిపోయిన పరిస్థితుల్లో మన గురించి జగన్‌రెడ్డి విమర్శలు చేయడం విడ్డూరం అన్నారు. ఉర్సా కంపెనీకి విశాఖలో 50 ఎకరాలను 90 పైసలు చొప్పున ఇడ్లీ, వడ కంటే తక్కువకు ఇచ్చారని పచ్చి అబద్దాలు చెప్పాడు. ఆ కంపెనీకి 56.30 ఎకరాలకు ఎకరా రూ.50లక్షల చొప్పున, 3.50 ఎకరాలను ఎకరా రూ.కోటి చొప్పున కేటాయించారు. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అనేక కంపెనీలకు ఉచితంగా భూకేటాయింపులు చేశారు. ఉద్యోగ, ఉపాధి పరిశ్రమలు, పెట్టుబడులను దృష్టిలో ఉంచుకుని పారిశ్రామిక వేత్తలను పిలిచి ఉచితంగా భూములిచ్చిన సందర్భాలు అనేకం ఉన్నాయి. రూ.కోటి, రూ.50లక్షల చొప్పున భూములు కేటాయిస్తే సీఎంగా పని చేసి వ్యక్తి ఇడ్లీ, వడలతో పోల్చి అసత్యప్రచారాలు చేయడం దురదృష్టకరం. ఉర్సా కంపెనీకి ఎకరా రూ.1కి ఇచ్చిఉంటే నేను సర్వేపల్లి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, జగన్‌రెడ్డిని పులివెందుల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయమని సవాల్ విసిరారు. ఈ రోజు దేశంలో ఏ మద్యం కంపెనీ అయినా స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునే అవకాశం ఏపీలో ఉందన్నారు. గతంలో పరిస్థితి ఏంటీ.. వైసీపీ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా అవినీతికి పాల్పడి విక్రయించిన నాసిరకమైన మందు తాగి ఎందరో ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది అనారోగ్యం పాలయ్యారు. అరాచకాలు చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి వ్యక్తి ఈ రోజు గంటల తరబడి పచ్చి అబద్దాలు చెడుతున్నారన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు కూడా రాబోతున్నాయి. వైసీపీ హయాంలో మాదిరిగా అరాచకాలు చేయబోం అన్నారు. జనంలో ఉంటూ, జనం కోసం పని చేస్తూ స్థానిక సంస్థల్లో ఘన విజయం సాధిద్దాం అన్నారు. 2029 ఎన్నికల్లో తిరిగి ఘన విజయం సాధించి నారా చంద్రబాబు నాయుడిని మరో సారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదిద్దాం అన్నారు. పేదలకు కూడు,గూడు, గుడ్డ ఉండాలని తపించిన పెద్దాయన ఎన్టీఆర్‌ను భారతరత్నతో గౌరవించాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

## సైనిక్‌స్కూల్ ప్రవేశపరీక్షలో నేతాజీ విద్యార్థుల విజయం



**నెల్లూరు,మే23 ప్రభాతవార్త–విద్య** శుక్రవారం విడుదలైన కోరుకొండ సైనిక్‌స్కూల్ ప్రవేశపరీక్షా ఫలితాల్లో నగరంలోని స్థానిక శ్రీనేతాజీ ఎమ్మెస్సార్ ఫైలెట్ హైస్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. కే. టెన్విష్‌రాయల్, టి. నిఖిలేష్, ఎన్. తేజస్విన్, జవివి మాకిష్ లతోపాటూ 93మంది విద్యార్థులు 500కిపైగా మార్కులు సాధించి ప్రతిభ కనపరిచారు. ఈ సందర్భంగా స్థానిక పాఠశాలలో విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నేతాజీ సుబ్బారెడ్డి మాట్లాడుతు ఫలితాల్లో తమ 30 మంది విద్యార్థుల్లో 27మంది అర్హత సాధంచటం జిల్లాకే గర్వకారణ మన్నారు. ఇంతటి విజయాలు సాధించేందుకు కృషిచేసిన ఉపాధ్యాయులకు సిబ్బందికి, ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు వేదవతి సుబ్బారెడ్డి, డైరెక్టర్స్ కే. నరేంద్రరెడ్డి, ఎస్. సుబ్రామ్, ఆలేఖ్యరెడ్డి, ప్రిన్సిపాల్ జవి. సుధ, వైస్ ప్రిన్సిపాల్ స్పందన, ఇన్‌చార్జ్ హేమలత, పి. సుశీల, శోభన్‌కుమార్, హెడ్‌మాస్టర్ నరసింహరావు, ఎఠ చెంచయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు అండగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

### - నలుగురికి ట్రై సైకిళ్ల అందజేత



**నెల్లూరురూరల్,మే 23, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా వ్యాప్తంగా వం దలాది మంది దివ్యాంగులను ఆదుకుం టున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆదివారం నెల్లూరులోని ఆయన నివాసంలో నలుగురు దివ్యాంగులకు ట్రై సైకిళ్ల అందచేశారు. నడవలేక అవస్థ లు పడే ప్రతి ఒక్క దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందచేయడం విపిఆర్ ఫౌండే షన్ లక్ష్యమన్నారు. మండలం యల్లాయపాలెంకు చెందిన చెంచయ్య, ముదివర్తికి చెందిన కోటయ్య, ఇందుకూరుపేట మండలం డేవిస్పేటకు చెందిన మనోహర్, అనుమసముద్రం మండలం సోమ శిలకు చెందిన కామేశ్వరి నెల్లూరు మాగుంట లేఅవుట్‌లోని విపిఆర్ నివాసంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ళు అందుకున్నారు. ట్రై సైకిళ్ళు అందుకున్న దివ్యాంగులు ఎంపి వేమిరెడ్డి దాతృత్వం పట్ల కృతజ్ఞ తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆగ్రో ఇండస్ట్రీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి సైనిక్‌స్కూల్ ప్రవేశపరీక్షల్లో సత్తా చాటిన గురుస్తాన్ విద్యార్థులు




**నెల్లూరు,మే23 ప్రభాతవార్త–విద్య** 2025లో జాతీయస్థాయి సైనిక్‌స్కూల్ 6వ తరగతి ప్రవేశ పరీక్షల్లో నగరంలోని స్థానిక గురుస్తాన్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు అద్భుత ప్రతిబ కనపరిచి సత్తా చాటారు. 300 మార్కులకు గానూ సయ్యద్‌మహమ్మద్ జైనుల్ అబుద్దీన్ 266 మార్కులు, నంది మండలసాయి నేతన్ 264, తలపనేని మోహిత్262, షేక్. అమన్‌భాష251 సాదించి సత్తా చాటారు. ఈ సందర్భంగా స్థానిక కోచింగ్ సెంటర్ లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోచింగ్ సెంటర్ కరస్పాండెంట్ షేక్. మహమ్మద్ ఖాన్ మాట్లాడుతు ఆలియా స్థాయిలో నిర్వహించిన ఈ పరీక్షల్లో తమ విద్యార్థి సాంద్రతారక్ 300 మార్కులకు గానూ 286 మార్కులతో జాతీయ స్థాయిలో 210 వ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 8వ ర్యాంకు, జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంకు కైవశం చేసుకోవటం జరిగిందన్నారు. అలాగే 11మంది తమ విద్యార్థులు 95శాతంకు పైగా మార్కులు సాధించారన్నారు. అత్యల్ప ఫీజులతో అత్యుత్తమ శిక్షణ ఇవ్వటం తమ ప్రత్యేకత అని తెలిపారు. అనంతరం విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షేక్. బీబిజాన్ పాల్గొన్నారు.

## ఎన్ని అక్రమకేసులు పెట్టినా భయపడేది బెదిరేది లేదు

### కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

### పైలాన్ ధ్వంసం కేసులో విచారణకు హాజరైన ప్రతాప్‌రెడ్డి



**కావలి, మే23 ప్రభాతవార్త** వైసిపి నేతలపై ఎన్ని అక్రమకేసులు పెట్టినా భయపడేది, బెదిరేదిలేదని వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. అమృతపథకం పైలాన్ ధ్వంసం కేసుకు సంబంధించి శుక్ర వారం కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి టూటౌన్ పోలీసుస్టేషన్‌లో విచారణకు హాజర య్యారు. దాదాపు ఆరున్నర గంటలపాటు పోలీసు అధికారులు మాజీ ఎమ్మెల్యేపై ప్రశ్నలవర్షం కురిపించారు. పోలీసు భారీ బందోబస్తు, కట్టుదిట్టాల మధ్య మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని టూటౌన్ పోలీసుస్టేషన్‌లో పోలీసు అధికారులు విచారించారు.



విచారణ అనంతరం ఆయన మీడియా తో మాట్లాడారు. ఒక కుట్రపూరితంగా దురుద్దేశంతో కక్షపూరితమైన రాజకీయాలు చేస్తూ తమపై తప్పుడు కేసులు బనాయించారన్నారు. ఎప్పుడో జరిగిన అమృతపథకం పైలాన్ ధ్వంసం కేసు రీఓపెన్ చేసి తమపై తప్పుడు కేసులు పెట్టారని మాజీ ఎమ్మె ల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పైలాన్ ధ్వంసం తమకు సంబంధంలేదన్నారు. ప్రభుత్వ ఆస్తులు పరిరక్షిస్తామే తప్ప ధ్వంసం చేసేందుకు సహకరించమన్నారు. పైలాన్ ధ్వంసం కేసును అడ్డం పెట్టుకుని 13 మందిపై 307, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసిన కేసులు వైసిపినేతలపై పెట్టడం జరిగిందన్నారు. వైసిపికి సహకరించిన కొంతమంది పాత్రికేయులను జైలుకు పంపారన్నారు. కొంతమంది మీడియా సోదరులు ప్రెస్‌క్లబ్ కావాలని ఆనాడు ఎమ్మెల్యేగా ఉన్న తనను అడగడం జరిగిందన్నారు. ప్రభుత్వ స్థలాలకోసం చూడడం, ఆ తర్వాత అధికారులతో మాట్లాడి అన్నా క్యాంటిన్‌లో ప్రెస్‌క్లబ్‌కు అనుమతివ్వడం జరిగింద న్నారు. పైలాన్ ధ్వంసం కేసును అడ్డంపెట్టుకుని అబద్ధపు సాక్ష్యాలతో కేసులు పెట్టడం జరిగిందన్నారు. టూటౌన్ పోలీసుస్టేషన్‌లో ఆరున్నర గంటలపాటు 42 ప్రశ్నలు వేశారన్నారు. అన్నింటికి సమాధానం చెప్పామన్నారు. వైసిపి నేతలపై కేసులు పెట్టడంలో కుట్రకోణం దాగిఉందన్నారు. తమపై పెట్టిన అక్రమ కేసులకు సంబంధించి న్యాయస్థానం కొంత వెసులుబాటు ఇవ్వడంతో పోలీసులు విచారణకు రమ్మని కోర డంతో పోలీసుస్టేషన్‌కు రావడం జరిగిందన్నారు. ప్రజలకోసం తమ నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి నిరం తరం పాటుపడుతున్నారన్నారు. ప్రజల అభ్యున్నతికి పాటుపడతామే తప్ప అక్రమకేసులకు భయపడేది, బెదిరేది లేదని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి స్పష్టంచేశారు. తెలుగుదేశంపార్టీ చేస్తున్న అరాచకాలను, అక్రమాలను త్వరలో బయటపెడతామని ఆయన హెచ్చరికలు చేశారు. న్యాయం తప్పక గెలుస్తుందన్నారు. తానుటూటౌన్ పోలీ సుస్టేషన్‌కు విచారణ నిమిత్తం వెళుతుంటే వైసిపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారన్నారు. వారందరికి ధన్యవాదాలు చెబుతున్నానన్నారు. టూటౌన్ పోలసుస్టేషన్‌లో విచారణ అధికారిగా టూటౌన్ సిఐ గిరిబాబు వ్యవహరించారు. ఈవిచారణలో వన్‌టౌన్ సిఐఫిరోజ్, రూరల్‌సిఐరాజేశ్వరరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కందుకూరు ప్రకాశంలో కలపాలి : ఎమ్మెల్యే



**కందుకూరు, మే23, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో శుక్ర వా రం నెల్లూరు పార్లమెంట్ మినీ మహానా డు జరిగింది. ఈ కార్యక్ర మం లో పాల్గొన్న శాసనస భ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మా ట్లాడుతూ కందుకూరు నియో జకవర్గం భాగా వెనుకబడిన ప్రాంత మని, నియోజ కవర్గంలో జరిగిన మినీ మహానాడులో నియోజ కవర్గంలోని 7 ప్రధాన సమస్యలపై తీర్మానం ప్రవేశపెట్టడం జరిగింది. ము ఖ్యంగా గత వైసీపీ ప్రభుత్వం జిల్లాలను అస్తవ్యస్తంగా విభజించి కందుకూరు నియోజక వర్గాన్ని ప్రకాశం జిల్లా నుండి నెల్లూరు జిల్లాలో కలిపి ప్రజలకు తీవ్ర అన్యాయం చేసింది. కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లాలో కలపాలని, రాళ్లపాడు ప్రాజెక్టుకు ఎడమ కాలువ పనులను త్వరి తగతిన పూర్తి చేయాలని, సోమశిల ఉత్తర కాలువ ద్వారా 1.5 టీఎంసీ నీటిని తీసుకురావాలని ఆయన ప్రతిపాదించారు. ఈ పనులు పూర్తయితే వందల ఎకర కాల భూమి సాగులోకి వస్తుంది. అనేక గ్రామాలకు తాగునీరు అందు తుందని పేర్కొన్నారు. పాలేరు, మన్నే రు నదులపై చెక్ డ్యామ్‌ల నిర్మాణం ద్వారా సాగు, తాగునీటి సమస్య లను పరిష్కరించవచ్చని, ఉలవపాడు మండలంలో మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు మ్యాంగో మార్కెట్, ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అలాగే, కందుకూరు పట్ట ణంలో ప్రధాన ట్రాఫిక్ సమస్యను తీర్చడానికి నార్త్ బైపాస్ రోడ్డు, ప్రముఖ పుణ్యక్షేత్రమైన మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి వచ్చే భక్తుల వాహనాలు రెండవ ఘాట్ రోడ్డు నిర్మాణం, మెట్ట ప్రాంతమైన కందుకూరు నియో జకవర్గానికి వెలుగొండ ప్రాజెక్టు జలాలను తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలని ఇంటూరి నాగేశ్వరరావు ప్రతిపాదించారు. ఈ ప్రధానమైన సమస్యలను పరిష్కరిస్తే కందుకూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగుతుందని ఆయన అన్నారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రవేశపెట్టిన పై ప్రతి పాదనలను పార్లమెంటరీ పార్టీ జిల్లా మినీ మహానాడు వేదికగా ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. పై తీర్మానాలను కడపలో జరిగే పార్టీ మహానాడులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకె ళ్తామని పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ తెలియజేశార న్నారు. కందు కూరు పట్టణ అధ్యక్షు డు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు నార్ని రోశయ్య, వలేటివారిపాలెం పార్టీఅధ్యక్షుడు మాదాల లక్ష్మీ నరసింహం, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరక్టర్ గుడ్లూరు పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, ఉలవపాడు పార్టీ అధ్యక్షుడు రాచకర్ల సుబ్బారావు, నియోజ కవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో చిన్న పిల్లలకు ఏసి గదులు

### డెల్టా ప్యాడ్స్‌తో విద్యార్థులకు ఎంతో ఉపయోగం

**బుచ్చి మే 23 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలోని కోనేటిమిట్ట వద్దన్న శ్రీగోపాల కృష్ణయ్య ఇంగ్లీషుమీడియం పాఠశాలలో నర్సరీ, ఎల్‌కేజి ఏజి తరగతును పాఠశాల కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్‌జీ ఏర్పాటు చేశారు. ఏసి గదులను అపస్మా రాష్ట్ర అడ్వైజర్ వెంకట రామయ్య,స్థానిక టిడిపి నేత దొడ్ల కోదండరామిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులను పాఠశాల సిబ్బంది ఘనంగా స్వాగతించారు. అనంతరం ముఖ్య అతిధులు మాట్లాడుతు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండడానికి నర్సరీ ఎల్కేజీ తరగతులకు ఏసి గదులు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడాలను ప్రోత్స హించడం కోసం పలు క్రీడా సామాగ్రిని అందుబాటులో ఉంచడం జరిగిందని అన్నారు. అనంతరం డెల్టా పబ్లికేషన్స్ ఆద్వర్యంలో అపస్మారిజిస్టర్ అయిన పాఠశాల విద్యార్థులకు డెల్టావారు రూపొందించిన ప్యాడ్స్ గురించి ,అందులో పొందు పరచిన యాప్ గురించి వివరించారు. ఈ ప్యాడ్స్ అన్ని తరగతుల వారికి ఎంతో ఉపయోగరమని అన్నారు. ఈకార్యక్రమంలో అపస్మా రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ప్రభాకర్ జిల్లా ఉపాధ్యాక్షులు వెంకటాద్రి, జిల్లా కార్యవర్గ సభ్యులు, హరిబాబు, కోవూరు నియోజకర్గం అధ్యక్షులు దయాకర్‌రెడ్డి, సెక్రటరీ మల్లేశ్వ రరెడ్డి,గౌరవ అధ్యక్షులు రామసుబ్బారెడ్డి, పాఠశాల డెల్టా పబ్లికేషన్స్ వారు పాల్గొన్నారు.



